క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం శిరీష తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని విద్యార్థినులు స్వాతి, రూప, స్నేహిత, అంకిత రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఖోఖో పోటీలకు..


ఎంపికైన విద్యార్థినులు

కూసుమంచి: ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన ఖోఖో పోటీల ఎంపికలో అండర్ 14, 17 విభాగాల్లో మండలంలోని చేగొమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో 9వ తరగతి విద్యార్థిని ఎం.అక్షర, అండర్ -14 విభాగంలో 7వ తరగతి విద్యార్థినులు ఎం. సింధు , రిషిత ఎంపికయ్యారు. ఈ మేరకు హెచ్‌ఎం రాధాకృష్ణ, పీడీ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

‘పాయల’కు లయన్స్ అవార్డ్


అవార్డు అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: లయన్స్ క్లబ్‌లో వివిధ హోదాల్లో సేవలందించిన ఖమ్మం నగరంలోని గుట్టలబజార్‌కు చెందిన పాయల నాగేశ్వర రావుకు డిస్ట్రిక్ట్ సెక్రటరియేట్ అవార్డు దక్కింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద సోమవారం జరిగిన లయన్స్ క్లబ్ కార్యక్రమంలో గవర్నర్ శివప్రసాద్, ప్రతినిధులు పాయల నాగేశ్వరరావుకు అవార్డును అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు ఆచవరపు రాఘవ రెడ్డి, మోతుకూరి మురళీధర్ రావు, తీగల మోహన్‌రావు, యానాల మోహన్ రెడ్డి, డాక్టర్ డీవీసీ రావు, వెంకయ్య, విశ్వేశ్వరరావు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పాషా

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని నేలకొండపల్లి–కూసుమంచి ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎండీ పాషా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించగా అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. యూనియన్ మాజీ అధ్యక్షుడు బల్లి వెంకన్న, పులిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దేవర
వినోద	దేవర
సాయిరాం	దేవర
ఆదిత్య	దేవర, మత్తువదలరా 2
శ్రీనివాస	దేవర, సత్యంసుందరం

\- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	64	బచ్చలికూర	3
వంకాయ	36		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	40	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	40	తోటకూర	3
దొండ	40		20
పొట్లకాయ	60	గోంగూర	5
చిక్కుడు	50		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	2
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		50
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	54		25
క్యాప్సికం	66	-ఖమ్మం వ్యవసాయం	

రెండో ఏడాదిలోకి..

- మెడికల్ కాలేజీలో మొదలైన సెకండ్ ఇయర్..
- తొలిరోజు ఓరియెంటేషన్.. 3నుంచి క్లినికల్ తరగతులు


ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీ

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మొదటి బ్యాచ్ విద్యార్థులకు సోమవారం సంవత్సరం తరగతులు మొదలయ్యాయి. ఈ సందర్భంగా తొలిరోజు పాథాలజీ, మైక్రో బయాలజీ, ఫార్మకాలజీ సబ్జెక్టులపై ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల పాటు ఈ తరగతులు నిర్వహించాక 3వ తేదీ నుంచి క్లినికల్ తరగతుల్లోకి అడుగుపెట్టనున్నారు. కాగా, మొదటి సంవత్సరం తరగతి గదులకే పరిమితమైన విద్యార్థులు ఈ ఏడు మాత్రం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో క్లినికల్(ప్రాక్టికల్స్) తరగతులకు హాజరుకానున్నారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు పెద్దాస్పత్రిలో వివిధ విభాగాల్లో శిక్షణ ఉంటుందని, ఒక్కో విద్యార్థి ఏడు విభాగాల్లో 36 నెలల పాటు క్లినికల్ పాఠాలు నేర్చుకుంటారని అధికారులు తెలిపారు. ఆతర్వాత మధ్యాహ్నం నుండి కళాశాలలో తరగతులు కొనసాగుతాయి. కాగా, మొదటి సంవత్సర ఫలితాలు ఇటీవలే విడుదల చేయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం విదితమే. ఈ మేరకు రెండో సంవత్సరంలోకి అడుగు పెట్టిన విద్యార్థుల్లో కొందరి అభిప్రాయాలు...

ఈ ఏడాది మెరుగైన శాతంతో...



మొదటి ఏడాది 65 శాతంతో ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించా. రెండో సంవత్సరం పర్సంటేజీ మరింత మెరుగయ్యేలా కృషి చేస్తా. క్లినికల్ తరగతుల కోసం తొలి విడతలో జనరల్ మెడిసిన్ కేటాయించారు. గురువారం నుండి జనరల్ ఆస్పత్రిలో తరగతులకు హాజరవుతా.

– బి.అవినాష్

చక్కగా బోధించారు..



మొదటి ఏడాది ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు చక్కగా బోధించారు. అందువల్లే ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యాను. ఈ ఏడాది మరింత కష్టపడి ఎక్కువ మార్కులు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తా. జనరల్ మెడిసిన్ విభాగంలో ఆస్పత్రిలో శిక్షణ తీసుకోనున్నాను.

– ఏ.కరుణ

బోధన చాలా బాగుంది..



మెడికల్ కాలేజీ బోధన చాలా బాగుంది. అర్థం కాకపోతే మళ్లీ మళ్లీ చెబుతుండడంతో ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదు. అందుకే మొదటి ఏడాది మంచి ఫలితాలు నమోదయ్యాయి. సెకండ్ ఇయర్‌లో కూడా గతంలో మాదిరి కష్టపడి మరింత మెరుగైన పర్సంటేజీ సాధిస్తా.

– వై.వీ.ఎస్.పవిత్ర

మాన్‌సింగ్ సేవలు అభినందనీయం


మనోహర్ దంపతులను సత్కరిస్తున్న డీడీ, అధికారులు

ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ సంక్షేమశాఖ వసతిగృహం వాచ్‌మెన్‌గా ఉద్యోగంలో చేరిన నాటి నుంచి నేటివరకు మాన్‌సింగ్ మనోహర్ ఉత్తమ సేవలందించారని ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ కొనియాడారు. అన్నారు. ఖమ్మంలోని ఎస్సీ బాలుర వసతిగృహం(బీ) ఖమ్మం వాచ్‌మెన్ మనోహర్ ఉద్యోగ విరమణ సభ సోమవారం సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మనోహర్ దంపతులను సత్కరించిన డీడీ మాట్లాడుతూ 39ఏళ్ల పాటు ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.బిక్కు, కె.రమణ, ఖమ్మం డివిజన్ ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూఓ అబ్దుల్ రహూఫ్, ఎస్సీ, ఎస్టీ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.వసంతరావు, కె.రాంప్రసాద్‌తో పాటు కోడి లింగయ్య, ఎస్.వెంకట్‌రెడ్డి, టి.స్టాలిన్, ఎన్.విజయ, ఎం.విజయలక్ష్మి, ఎస్.తిరుపతిరావు, జి.నరేష్, వెంకన్న, దుర్గారావు, ఝాన్సీ, మున్నీ పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇటీవల వైరా మండలం పాలడుగు గ్రామంలో ఆపాఠశాల హెచ్‌ఎం విద్యార్థునులపై అసభ్యకరంగా ప్రవర్తించారని నిరసనగా సోమవారం ఖమ్మంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి బంగారు భవిష్యతకు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయులు వారి వృత్తికే కళంకం తెస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్, వంశీ, మనోజ్, రాకేష్, మౌనిక, ప్రవళిక, చైతన్య, రమ్య, దివ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి..


నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: సింగరేణి మండల మాజీ ఎంపీపీ పద్మావతి అల్లుడు ఇటీవల చనిపోగా నగరంలోని ముస్తాఫానగర్‌లో ఆయన దశదినకర్మకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఖమ్మంఅర్బన్: రిటైర్డ్ ఏఈ తెనాలి సుబ్బారావు సతీమణి హేమ శైలజ సుధ అనారోగ్యంతో చనిపోగా టీజీవో రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నివాసాల నడుమ టవర్ నిర్మాణం నిలిపివేయాలి

నేలకొండపల్లి: నివాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని బాధితులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని బైరవునిపల్లి గ్రామంలో ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణం చేపడుతున్నారని, దాని వలన ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపాక రామదాసు, రామకృష్ణ, కుక్కల నరసింహారావు, సత్యం, వెంకటేశ్వర్లు, పెద్దపాక మల్లేశ్వరరావు, మదారు, సుజేశ్వరరావు, మాతంగి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

నేలకొండపల్లి: రైతుల సంక్షేమమే సొసైటీ లక్ష్యమని బోదులబండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ అనంతు కాశయ్య అన్నారు. మండలంలోని బోదులబండ సొసైటీలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సొసైటీ కార్యదర్శి అయినంపూడి నాగేశ్వరరావు లాభ, నష్టాలు, క్రయ, విక్రయాలు తదితర విషయాలను సభ్యులకు వివరించారు. రైతులు వివిధ అంశాలపై పాలకవర్గం ను ప్రశ్నించారు. జిల్లాలోనే బోదులబండ సొసైటీ ని ఆదర్శంగా నిలిపేందుకు అందరి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు అందిస్తున్నాం

కామేపల్లి: కామేపల్లి సొసైటీ పరిధిలోని రైతులకు సకాలంలో రుణాలు అందిస్తున్నామని సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం అన్నారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో మహాజన సభ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సంఘ పరిధిలోని రైతులకు రుణమాఫీ వర్తించిన వారందరికీ సకాలంలో రుణాలు అందిస్తున్నామన్నారు. రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

ఖమ్మంఅర్బన్: ఖమ్మం అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి సోమవారం ఫిర్యాదుదారులకు సీఐ భాను ప్రకాష్ అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం ఉండొద్దు


ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతినిధులు, కార్యకర్తలు

ఖమ్మంగాంధీచౌక్: హిందూ దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం వైదొలగాలని డిమాండ్ చేస్తూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో ర్యాలీ నిర్వహించారు. పీఠాధిపతులు, స్వామీజీలు, ఆధ్యాత్మిక, సామాజిక వేత్తలతో ఆర్మిక పరిషత్తులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అన్యాక్రాంతమైన దేవాలయాల భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, దేవాలయాల స్థిర, చర ఆస్తులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ ప్రతినిధులు మల్లికార్జున్, రామకృష్ణ, శ్రీనివాస్, రవి, రాంబాబు, వేణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వయోవృద్ధుల దినోత్సవం

ఖమ్మంవన్‌టౌన్: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి కె.రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు టీటీడీసీలో మొదలయ్యే వేడుకలకు వయోవృద్ధులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు హాజరుకావాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: ఇటీవల నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో జరిగిన అండర్ 14, 17 ఫుట్‌బాల్, అథ్లెటిక్, రన్నింగ్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి.నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. సోమవారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నష్ట పరిహారం ఇప్పించాలని వినతి

ఖమ్మంరూరల్: మండలంలోని తీర్థాలలో వరద బాధితులకు నష్టపరిహారం ఇంకా అందలేదని, వారికి పరిహారం ఇప్పించాలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌కు మాజీ సర్పంచ్ బాలునాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో 225 కుటుంబాలు వరద తాకిడికి గురయ్యాయని, అందులో ఇంకా 147 మందికి పరిహారం అందలేదన్నారు. వెంటనే పరిహారం అందించాలని కోరారు. గుగులోత్ లాలు, బానోత్ వీరన్న, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి


భవనాన్ని ప్రారంభిస్తున్న దయాకర్

కామేపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఏపీజీవీబీ బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు జనరల్ మేనేజర్ దయాకర్ అన్నారు. కామేపల్లి ఏపీజీవీబీ బ్యాంకును నూతన భవనంలోకి మార్చగా సోమవారం భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు ఉదయ్, సుధీర్‌కుమార్, బ్యాంకు మేనేజర్ మనోజ్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ సభలను జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: అక్టోబర్ 21న ఖమ్మంలో నిర్వహించే పీడీఎస్‌యూ అర్థ శతాబ్ది ఉత్సవ సభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్ కోరారు. సోమవారం ప్రభుత్వ మహిళా కళాశాల నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల, శ్వేత, భాను, రామకృష్ణ, అఖిల, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలీఖాన్

ఖమ్మం మామిళ్లగూడెం: ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ తెలిపారు. ఖమ్మంలోని దారుల్ ఉలుం ఇస్లామియా మదర్సాలో ఆదివారం రాత్రి జమీయతె ఉలేమా హింద్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ద్వారా మైనార్టీల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. అనంతరం ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదర్సా కరస్పాండెంట్ మహ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ మాట్లాడగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌తో పాటు ముఫ్తీ జలాలుద్దీన్, నరేందర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ గ్రీవెన్స్‌కు 24 వినతులు


వినతులు స్వీకరిస్తున్న ఏఎంసీ సంపత్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మంనగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు ప్రజల నుంచి 24 వినతులు వచ్చాయి. సోమవారం కేఎంసీ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ స్వీకరించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వచ్చినట్టు అధికారులు తెలిపారు. వీటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కృష్ణాలాల్, ఆర్‌వో జి.శ్రీనివాస్, ఏసీపీ వసుందర తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని తహసీల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జె.మానిక్‌రావు అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలు విషయాలపై ఫిర్యాదులు అందాయి. ఎంపీడీఓ యం.యర్రయ్య, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, మిషన్ భగీరథ డీఈఈ ఓం ప్రకాష్, ఇరిగేషన్ ఏఈ తాళ్లూరి నరేష్, పీఆర్ ఏఈ ప్రసాద్, ఐకేపీ ఏపీయం అశోక్‌రాణి, విద్యుత్ శాఖ ఏఈలు కె.రామారావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పలు సమస్యలపై వినతులు అందజేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలలోని సమస్యలను బీఎస్పీ నాయకులు తహసీల్దార్‌కి విన్నవించారు. సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను రక్షణ కల్పించాలని, ప్రభుత్వ భూములలో బోర్డులు ఏర్పాటు చేయాలని విన్నవించారు. మట్టే నాగేశ్వరరావు, కొమ్ము పూలే, కొమ్ము శ్రీను పాల్గొన్నారు.


నేలకొండపల్లిలో..


తిరుమలాయపాలెంలో..

శిక్షణ ప్రారంభం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కేసీ) ఆధ్వర్యంలో సీ 2 సీ, సాఫ్ట్ స్కిల్స్‌పై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైనట్టు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ ఆంటోని, మెంటర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: రేపటి నుంచి ఈ నెల 5 వరకు నిర్వహించే కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ కోరారు. సోమవారం ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్, సత్యనారాయణ, నకిరకంటి చిరంజీవి, నరేష్, యాదగిరి, నవీన్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు సాయం అందించాలి

ఖమ్మంఅర్బన్: జిల్లాలో వచ్చిన అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే సాయం అందించి ఆదుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, మండపల్లి కోటి, అశ్వనికుమార్, రవి, జయరామ్, వెంకన్న తదితరులు మాట్లాడారు.

సభ్యత్వ నమోదుకు ప్రచారం


ప్రచార ఆటోను ప్రారంభిస్తున్న సత్యనారాయణ

ఖమ్మంఅర్బన్: బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్నట్లు 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు పార్టీ ఖమ్మం టౌన్ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యాన చేసిన ప్రచార ఆటోను రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ సభ్యత్వ నమోదును ప్రజల్లోకి తీసుకువెళ్లేలా ప్రచార వాహనం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. అల్లిక అంజయ్య, కంపసటి అంజన్న, సీతారాములు, సాంబశివరావు, రాము ఉన్నారు.

రేషన్‌షాపు ఏర్పాటుచేయాలి

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో నూతనంగా రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం యూత్ కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భూక్యా. సురేష్‌నాయక్ సోమవారం తహసీల్దార్ పి. రాంప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్‌క్రాస్‌రోడ్‌లోని కార్డుదారులు సరుకుల కోసం పెదతండాకు వచ్చి సరుకులు తీసుకెళ్లాల్సి వస్తోందన్నారు.

వరద బాధితులకు అండగా..


ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న సురేష్

ఖమ్మంరూరల్: మున్నేటి పరిసర ప్రాంతాల్లో వరద ముంపునకు గురైన బాధితులకు అండగా ఖమ్మం మేత్రాసనం సాంఘిక సేవా సంస్థ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఫాదర్ రెవరెండ్ దామాల సురేష్ తెలిపారు. సోమవారం నాయుడుపేటలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి, ముదిగొండ మండలాల్లోని 30 గ్రామాలతో పాటు నగరంలోని ముంపు డివిజన్లలోని 5 వేలమంది వరద బాధితులకు సరుకులు, చీరలు, దుప్పట్లు, మంచినీరు అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫాదర్లు శౌరి, బత్తుల జయరాజు, సుధాకర్, అమల్, ఛార్లెస్, కొమ్ము ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ల వితరణ...

కూసుమంచి: మండలంలోని నాయుతండాలో వరద బాధితులకు లక్ష్మీ తులసి ఆటోమొబైల్స్ యజమాని మాధవరావు ఆధ్వర్యంలో 33 కుటుంబాలకు సీలింగ్ ఫ్యాన్‌లను వితరణ చేశారు. తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీఓ రాంచందర్‌రావు వీటిని బాధితులకు అందజేసి దాతను అభినందించారు. ఇన్‌చార్జ్ కార్యదర్శి రాజశేఖర్, నాగరాజు ఉన్నారు.

దుప్పట్లు పంపిణీ..

నేలకొండపల్లి: వరద బాధితులకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సూచనల మేరకు అధికారులు, సిబ్బంది దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని సుర్దేపల్లిలో దుప్పట్లు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గిడ్డంగుల సంస్థ గోదాముల మేనేజర్ సుందర్ లాల్, కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, జెర్రిపోతుల అంజిని, గరిడేపల్లి రామారావు, దోసపాటి శేఖర్, యడవల్లి నాగరాజు, ఎల్.వీరబాబు, రవీందర్, తోళ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


నేలకొండపల్లి: దుప్పట్లు, బెడ్‌షీట్లు పంపిణీ..


కూసుమంచి: ఫ్యాన్ల వితరణ..